విశాఖపట్టణం
సోమవారం 6 ఏప్రిల్ 2026

For a pure tomorrow..

# జయజయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 72 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## 5 కిలోల సిలిండర్లకు ఫుల్ డిమాండ్




రెండు వారాల్లో 6.6 లక్షల సిలిండర్ల సేల్స్

కేంద్ర ప్రభుత్వ గణంకాలు వెల్లడి

2



## మమతకు కౌంట్ డౌన్

**బెంగాల్‌లో ఆటవిక రాజ్యం**

**మే 4 తర్వాత టీఎంసీ మూల్యం చెల్లిస్తుంది**

**ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు**

**పశ్చిమ బెంగాల్‌లో మెగా ర్యాలీ**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మరింత వెడెక్కింది. కూచ్‌బిహార్‌లో ఆదివారంనాడు జరిగిన మెగా ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా, సందేశ్‌కాళి ఘటనలపై ప్రధాని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో 'మహా ఆటవిక రాజ్యం' నడుస్తోందని, ఈ ఘటనలను టీఎంసీ బాధ్యత వహించాలని అన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి ..మిగతా 2లో


# యాక్షన్ ప్లాన్..!

**వంద రోజుల కార్యాచరణ**

**ఏప్రిల్ 6 నుంచి జులై 14 నీటి భద్రతకు చర్యలు**

**సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు**

**సాగునీటి సంగాల సభ్యులతో టెలికాన్ఫరెన్స్**



మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

(అమరావతి - జయజయహే)

నీటి సంరక్షణ- జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నీటి సంరక్షణకు యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో నీటి సంరక్షణ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ మేరకు సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు రచించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదివారం రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'నీటిభద్రత- సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ రేపటి నుంచి జులై వరకు సాగుతుంది. నీటి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యతే కాదు.. ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలి. దీనికి సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. ప్రతి చుక్కనూ ఒడిసి పట్టుకోవాలి.. ప్రతి బొట్టును ..మిగతా 2లో

## వర్షాలు.. ఎండలు..!


**రానున్న రెండు రోజులు విభిన్న వాతావరణం**


**ఉత్తరాంధ్ర, కోస్తాలో వర్షాలు**

**మరికొన్ని చోట్ల తీవ్ర ఉష్ణోగ్రతలు**

(అమరావతి - జయజయహే)

రానున్న 2 రోజులు ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకోనున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం, మంగళవారం మేఘావృతమైన వాతావరణంతో పాటు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మరోవైపు కొన్ని జిల్లాల్లో ఎండలు ప్రభావం అధికంగా ఉంటుందని ప్రజలను హెచ్చరించారు. దక్షిణ కోస్తాంధ్ర -పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని ప్రఖర్ జైన్ తెలిపారు. రాయలసీమ, పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనము విస్తరించి ఉందని పేర్కొన్నారు. వీటి ప్రభావంతో ఏప్రిల్ 6, 7 తేదీల్లో మేఘావృతమైన వాతావరణంతో పాటు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు ముఖ్యంగా పొలాల్లో పని చేసే రైతులు, పశు కాపరులు చెట్ల కిందకు ..మిగతా 2లో





## ఏజెన్సీలో భూ ప్రకంపనలు

**3 సెకన్ల పాటు కంపించిన భూమి**

**భయంతో పరుగులు తీసిన జనం**

2



## పెళ్లి కోసం రైల్వే కోచ్ బుక్..!

**సోషల్ మీడియాలో వైరల్**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

భారతీయ వివాహాలంటేనే అట్టహాసాలు, హంగులు, ఆర్భాటాలు. సాధారణంగా పెళ్లి బృందం వెళ్లడానికి బస్సులు లేదా కార్లు బుక్ చేయడం చూస్తుంటాం. కానీ, ఒక కుటుంబం ఏకంగా ట్రైన్‌లో ఒక పూర్తి కోచ్‌నే బుక్ చేసి, తమ పెళ్లి ప్రయాణాన్ని అత్యంత సందడిగా మార్చుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ అవుతున్న వీడియోలో.. అతిథులను ఆహ్వానిస్తూ ఒక పోస్టర్, కోచ్ నేమ్‌ప్లేట్‌కు దండ కట్టడం చూడవచ్చు. అలాగే, కోచ్‌ను పూలతో అలంకరించి, బంధువులందరూ పాటలు పాడుతూ, డ్యాన్స్‌లు చేస్తూ సందడి చేస్తున్నారు. వధువు కేక్ కట్ చేస్తుండగా, కుటుంబమంతా ఆమె ..మిగతా 2లో

## హోరాహోరీ..!



**తమిళనాట ఆసక్తికర పోరు**

**డీఎంకే, ఏఐడీఎంకే మధ్య పోటాపోటీ**

**సత్తా చాటనున్న టీవీకే విజయ్**

**ప్రీ పోల్ సర్వేలలో వెల్లడి**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఇప్పటికే పార్టీలన్నీ కూడా నామినేషన్లు దాఖలు చేయడం, అభ్యర్థుల ప్రకటన, ప్రచార కార్యక్రమాలతో బిజీగా ఉన్నాయి. ఏప్రిల్ 23న ఒకే దఫాలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించే పార్టీ ఏది అనే దానిపై రెండు ప్రీ పోల్ సర్వేలు ఆసక్తికర నివేదికలు వెల్లడించాయి. ఈ పోల్ సర్వేల్లో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. ఎన్నికలకు ముందు కొత్త పార్టీ పెట్టి.. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్రంగా బరిలోకి దిగిన విజయ్ పార్టీ అనూహ్య రీతిలో ఓట్లు సాధిస్తుందని ప్రీ పోల్ సర్వేలు వెల్లడించాయి. లోక్ పోల్ నిర్వహించిన సర్వే ప్రకారం, ..మిగతా 2లో



## విద్యుత్ తీగలు తగిలి బస్సు దగ్ధం

**డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ప్రమాదం**


**21 మంది ప్రయాణీకులు సురక్షితం**

2

# యాక్షన్ ప్లాన్..!

మొదటి పేజీ తరువాయి...

సంరక్షించుకోవాలి. భూగర్భ జలాలను పెంచాలి. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టాలి. ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలి. ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలి. జులై 10 నుంచి 14 జులై మధ్య పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలి. 100 రోజుల్లో ఈ పనులు చేపట్టాలి. ఆ తర్వాత వర్షాలు పడతాయి. భూగర్భ జలాలనూ సంరక్షించుకోవాలి. నీటి భద్రత చేపట్టాలి. రిజర్వాయర్లలో నిండుగా నీళ్లున్నాయి. గతానికంటే భూగర్భ జలాలు పెరిగాయి. నీటి భద్రత ఇవ్వగలిగితే.. మిగిలిన రంగాల్లో అభివృద్ధి దానంతటికి అదే జరుగుతుంది. తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీళ్లు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వేసవికి ముందు 6 మీటర్లు, వర్ష కాలం తర్వాత 3 మీటర్ల లోతున భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. నీటిని నిల్వ చేయాలి.. పొదుపు చేయాలి. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి.. ప్రతి చుక్కనూ సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 8.7 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నాయి. కనీసం 1.5 మీటర్ల మేర గ్రౌండ్ వాటర్ పెంచాలి. జలధార అని పేరు పెట్టి నీటి భద్రత, సంరక్షణ చర్యలను అన్నమయ్య జిల్లా అద్భుతంగా చేపట్టింది. భూగర్భ జలాలను పెద్దఎత్తున పెంచారు. స్థానికంగా ఉన్న జలవనరులను వినియోగించుకున్నారు. అన్ని చెరువులను నింపారు.. భూగర్భ జలాలను పెంచారు. అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఫీడర్ ఛానెల్లను క్లియర్ చేయాలి. పూడిక తీత పనులు చేపట్టాలి. గుర్రపు డెక్క తొలగించాలి. చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలి. అప్పుడే ఎక్కువ నీటిని సంరక్షించుకోవచ్చు, ముంపును అరికట్టవచ్చు. అవసరమైన మేరకు చెక్ డ్యాంలను రిపేర్లు చేయాలి. కొత్త స్ట్రక్చర్లు నిర్మాణం చేపట్టాలి. భూగర్భజలాలు మరీ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్ తయారు చేసుకోవాలి. ఆయా సాగునీటి సంఘాల పరిధిలో నీటి లభ్యత ఏ మేరకు ఉందో అంచనా వేసుకోవాలి. ఎంత డిమాండ్ ఉందో లెక్కలు వేసుకోవాలి. మైక్రో ఇరిగేషన్ పెంచాలి.. వృథాగా నీరు పోకుండా చూడాలి. 100 రోజుల్లో మిషన్ అప్రోచ్‌తో పని చేయాలి. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. కొద్దిపాటి శ్రద్ధ పెడితే నీటి సమస్య లేకుండా చేయవచ్చు. కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్నారు. ఇప్పుడు హార్టీకల్చర్ హబ్‌గా మారింది. పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యతల వారీగా చేపడుతున్నాం. హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగా వంటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ హయాంలో చేపట్టాం. ఇప్పుడు



పోలవరం సహా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేస్తూ నదీ జలాలను సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేస్తున్నాం. సాగునీటి సంఘాలు కూడా అదే తరహాలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. వర్షపునీరు సంరక్షించుకోగలిగితే మంచి ఫలితాలు వస్తాయి. 2024 మే నుంచి 2025 మే వరకూ 2.20 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి.. అంటే 200 టీఎంసీల నీటిని పెంచుకోగలిగాం. ప్రజాచైతన్యం.. ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి' అని చంద్రబాబు సూచించారు. కాగా, నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యతపై సోమవారం నాడు తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరై నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయనున్నారు.

# పెళ్లి కోసం రైల్వే కోచ్ బుక్..!

మొదటి పేజీ తరువాయి...

చుట్టూ చేరి కేరింతలు కొడుతూ కనిపిస్తారు. ఒక టికెట్ కలెక్టర్ బంధువులను దాటుకుంటూ తన పని తాను చేసుకుంటూ, ఆ గందరగోళంలో కూడా చిరునవ్వులతో కలిసిపోతూ కనిపిస్తాడు. బయటి వ్యక్తుల ఇబ్బంది లేకుండా, కేవలం తమ బంధు మిత్రులతోనే కలిసి ప్రయాణిస్తుండటం ఈ వీడియో ప్రత్యేకత. రైల్వే శాఖ అందించే 'ఫుల్ టారిఫ్ రేట్' పథకం కింద వీరు ఈ సౌకర్యాన్ని పొందినట్లు తెలుస్తోంది. ఈ వీడియోపై సోషల్ మీడియాలో రక రకాలుగా స్పందిస్తున్నారు. ఒక నెటిజన్ 'అల్టిమేట్ వెడ్డింగ్ ఐడియా' అని కామెంట్ చేస్తే, 'టిక్కెట్లు దొరక్క అల్లాడుతుంటే, ఇలా కోచ్‌లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం ఎంతవరకు సమంజసం? అని ఒక నెటిజన్ కామెంట్ చేశారు.



# మమతకు కౌంట్ డౌన్

మొదటి పేజీ తరువాయి...

కౌంట్‌డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి చాలా దారుణంగా తయారైందని ప్రధాని విమర్శించారు. బెంగాల్ ప్రజలను టీఎంసీ లూటీ చేసిందని, మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత టీఎంసీ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. కేంద్రలోని బీజేపీ ఇంతవరకూ 3 లక్షల మంది సోదరీమణులను కరోడ్‌పతి దీదీలను చేసిందని, దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చిందని చెప్పారు. ఇందువల్ల 2020 లోక్‌సభ ఎన్నికల నుంచి పశ్చిమబెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుపుతున్నామని చెప్పారు. మన తల్లులు, సోదరీమణులకు 40 ఏళ్లుగా చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు లేకుండా పోయిందని, ఇంకా జాప్యం జరగడం సరికాదని అన్నారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఇందువల్ల ఎలాంటి నష్టం జరగదని, అన్ని రాష్ట్రాలు, అందరి హక్కుల పరిరక్షణ జరుగుతుందని భరోసా ఇచ్చారు.

### టీఎంసీ సిండికేట్‌కు భయపడొద్దు

పోలింగ్ రోజున టీఎంసీ గూండాలకు భయపడవద్దని, చట్టాన్ని నమ్మండని మోదీ కోరారు. మే 4న టీఎంసీ పాలన ముగియగానే ఆ పార్టీ గూండాలు, సిండికేట్లపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, రాబోయే ఎన్నికలు టీఎంసీ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని, ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహిస్తుందనే నమ్మకం తనకు ఉందని అన్నారు. కాగా, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి

# వర్షాలు.. ఎండలు..!

మొదటి పేజీ తరువాయి...

వెళ్లి నిల్చోవద్దని ఆయన హెచ్చరించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరుతో పాటు రాయలసీమలోని అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. సోమవారం నాడు పోలవరం జిల్లా చింతూరు, ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు.

### 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు

ఆదివారం నాడు పార్వతీపురం మన్యం జిల్లాలోని వీరఘట్టం, నెల్లూరు జిల్లాలోని నెల్లూరుపాలెంలో 42.4లీజ, తిరుపతి జిల్లాలోని రేణిగుంటలో 42.3లీజ, మార్కాపురం జిల్లాలోని నందన మారెళ్లలో 41.8లీజ, కడప జిల్లాలోని ఒంటిమిట్టలో 41.5లీజ, కృష్ణా జిల్లాలోని పెద్దపారుపూడిలో 41.3లీజ, చిత్తూరు జిల్లాలోని పలమనేరు, ప్రకాశం జిల్లాలోని చెరువుకొమ్ము పాలెంలో 40.9లీజ, కర్నూలు జిల్లాలోని తోవి, శ్రీకాకుళం జిల్లాలోని జి. సిగడాంలో 40.7లీజ, అనంతపురం జిల్లాలోని భట్టువానిపల్లిలో 40.5లీజ, పల్నాడు జిల్లాలోని గురజాలలో 40.4లీజ, విజయనగరం జిల్లాలోని సంతకవిటిలో 40.3లీజ, నంద్యాలలో 40.1లీజ చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు, 66 మండలాల్లో 40లీజ కుపైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ సూచించారు.

# విద్యుత్ తీగలు తగిలి బస్సు దగ్ధం

## డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ప్రమాదం

## 21 మంది ప్రయాణీకులు సురక్షితం

(కడప - జయజయహే)

జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం తప్పింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుకు 11కేవీ విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటన కడప జిల్లా వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లి వద్ద చోటు చేసుకుంది. డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులంతా ప్రాణాలు రక్షించుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బస్సు ప్రమాదం గురించి తెలుసుకున్న ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే జిల్లా అధికారులకు ఫోన్ చేశారు. ప్రమాదం గురించి ఆరా తీశారు. విద్యుత్ తీగ తగలడం వల్లే బస్సు దగ్ధమైందని మంత్రికి అధికారులు వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో 21 మంది ప్రయా ణికులు ఉన్నట్లు పేర్కొన్నారు. వారంతా సురక్షితంగా బయపడ్డారని తెలిపారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్లే ప్రాణనష్టం తప్పిందని మంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ డ్రైవర్‌ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు.

# ఏజెన్సీలో భూ ప్రకంపనలు

## 3 సెకన్ల పాటు కంపించిన భూమి

## భయంతో పరుగులు తీసిన జనం

(పాడేరు - జయజయహే)

ఆంధ్ర ఊటీ అరకు లోయతో పాటు పాడేరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. శనివారం రాత్రి 11.31 నిమిషాలకు ఈ భూ ప్రకంపనలు వచ్చాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ఇళ్లలోని సామాన్లన్నీ చెల్లచెదురుగా పడిపోయాయి. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఇళ్లలోని ప్రజలంతా భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ భూకంప తీవ్రత 4.4గా ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఒడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ముంచంగిపుట్, హుకుంపేట, జోలాపుట్, సుజన్‌కోట తదితర ప్రాంతాల్లో సైతం భూమి కంపించినట్లు తెలుస్తోంది. గతంలో ఈ ప్రాంతంలో ఎప్పుడూ భూకంపం రాలేదని స్థానికులు చెబుతున్నారు




# 5 కిలోల సిలిండర్లకు ఫుల్ డిమాండ్

## రెండు వారాల్లో 6.6 లక్షల సిలిండర్ల సేల్స్

## కేంద్ర ప్రభుత్వ గణంకాలు వెల్లడి

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

పశ్చిమాసియాలో రగులుతున్న వేడి వల్ల వంటిళ్లలో మంటలు చెలరేగుతున్నాయి. హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు అంతర్జాతీయంగా తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో ప్రజలు సిలిండర్ కోసం ఏజెన్సీల వద్ద భారులు తీరుతున్నారు. అయితే, ఎల్‌పీజీ సమస్య తలెత్తినప్పటి నుంచి 14.2 కేజీ సిలిడంర్ కంటే 5 కిలోల సిలిండర్‌కు ఆదరణ పెరిగిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మార్చి 23 నుంచి ఇప్పటివరకు దాదాపు 6.6 లక్షల సిలిండర్లు అమ్ముడైనట్లు గణాంకాలు వెల్లడించాయి. అయితే, చెల్లుబాటయ్యే గుర్తింపు పత్రాలు చూపించడం ద్వారా సమీపంలోని ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నుంచి వీటిని తీసుకోవచ్చని పేర్కొంది. మరోవైపు, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో కొన్నిచోట్ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ పెరిగింది. దీంతో అధికారులు రంగంలోకి దిగి, అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మార్చి నుంచి 50 వేలకు పైగా దాచి ఉంచిన సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.



# హోరాహోరీ..!

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని కూటమి.. 234 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి.. 181-189 సీట్లు గెలుచుకునే అవకాశముందని వెల్లడించింది. అలాగే ఈ కూటమికి 40.1 శాతం ఓటు షేరు లభించనుందని సర్వే వెల్లడించింది. విపక్ష ఏఐఏడీఎంకే కూటమి (ఎన్‌డీఏ) 38 నుంచి 42 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని, దీనికి 29 శాతం ఓటు షేరు వస్తుందని సర్వే అంచనా వేసింది. ఈ సర్వే మార్చి 1 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించబడింది. ఇదిలా ఉంటే నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం తొలి ఎన్నికల్లోనే మంచి ఓటు శాతం సాధిస్తుందని.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకే పార్టీ 8-10 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని.. ఈ పార్టీకి 23.9 శాతం ఓటు షేరు రావచ్చని సర్వే అంచనా వేసింది. ఎన్‌టీకే, ఇతర పార్టీలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని, వాటి ఓటు శాతం వరుసగా 4.9 శాతం, 2.1 శాతంగా ఉంటుందని సర్వే తెలిపింది. ఈ సర్వే ప్రకారం ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎక్కువ మంది ప్రజలు ఎంకే స్టాలిన్‌ను కోరుకుంటున్నారు. ఆయన తర్వాత స్థానాల్లో విజయ్, పళనిస్వామి ఉన్నారు. డీఎంకే కూటమికి ప్రధాన బలం వారి సంక్షేమ పథకాలేనని సర్వే తెలిపింది. ముఖ్యంగా "కళైగ్నర్ మహిళా ఉరిమై తొగై", ఉచిత బస్ ప్రయాణం, బ్రేక్‌ఫాస్ట్ పథకాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళల్లో మంచి ఆదరణ పొందాయని సర్వే వెల్లడించింది. విజయ్ పార్టీకి యువత, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునేవారు, మరియు ప్రభుత్వంపై అసంతృప్తి ఉన్నవారి నుంచి మంచి మద్దతు లభిస్తుందని.. అయితే ఈ ఎన్నికల్లో విజయ్ పార్టీ ఒంటరిగా బరిలో దిగడం వల్ల ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం లేదని సర్వేలు తేల్చాయి. ఒంటరిగా పోటీ చేయడం వల్ల ఈ ఓట్లు ఎక్కువ సీట్లుగా మారకపోవచ్చని సర్వే తెలిపింది. మరో సర్వే 'పోల్ ట్రాకర్' కూడా.. డీఎంకే కూటమి భారీ మెజారిటీతో మళ్లీ అధికారంలోకి వస్తుందని అంచనా వేసింది. ఈ సర్వే ప్రకారం డీఎంకే కూటమి 172-178 సీట్లు గెలుచుకుని, 42.7 శాతం ఓటు షేరు సాధించవచ్చని అంచనా వేస్తోంది. అలాగే ఏఐఏడీఎంకే మాత్రం 46-52 సీట్లకు పరిమితమయ్యే అవకాశముందని.. అలాగే టీవీకే పార్టీకి 19.2 శాతం ఓటు షేరు లభించి 6-12 సీట్లు రావచ్చని వెల్లడించింది. ఎన్టీకే కు 0-2 సీట్లు, సుమారు 5.1 శాతం ఓటు షేరు లభించవచ్చని అంచనా. ప్రజల దృష్టిలో ఎంకే స్టాలిన్ అనుభవజ్ఞుడైన నాయకుడిగా కనిపిస్తున్నారని పోల్ ట్రాకర్ సర్వే వెల్లడించింది.

# తమ్ముళ్ల ఎన్టీఆర్ విగ్రహం ఏదయ్యా..!

## పార్టీ సరే.. మహానుభావుడి విగ్రహం ఎక్కడా..!

## ఎన్టీఆర్ విగ్రహానికి సుముహూర్తం ఇంకా కుదరలేదా ..?

**జయ జయహే , ఓజిలి : ప్రత్యేక ప్రతినిధి**



తెలుగుదేశం వ్యవస్థాపకుడు తెలుగు తమ్ముళ్లకు ఆరాధ్య దైవమైన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం లేక మండల కేంద్రం విలవిల్లాడుతుంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు .అన్న సూత్రంతో పేదలకు మెరుగైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడమే కాకుండా మహిళలకు సమాన హక్కులను కల్పించి అభ్యుదయవాదిగా నిలిచిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు. అంతటి మహానుభావుడుకి నేటికీ కూడా విగ్రహం ఏర్పాటు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఓజిలి మండల కేంద్రం ఉందంటే నమ్మశక్యం కావడం లేదు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటల ఉన్న ఓజిలి మండల కేంద్రం ఎన్టీఆర్ విగ్రహం లేక చిన్న బుచ్చి పోయింది. ఎన్టీఆర్ వర్ధంతి , జయంతి సందర్భంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించే చేతులు దులుపుకుంటున్నారే తప్ప తెలుగు తమ్ముళ్లకు , తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎన్టీఆర్ శాశ్వత విగ్రహం ఏర్పాటు చేయాలని ఆలోచన లేకపోవడం శోచనీయంగా మారింది. తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి రాజకీయ చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్. సామాన్యుడికి, పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది. ఆయన మృతి చెంది దశాబ్దాలు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అంతటి మహోన్నత వ్యక్తికి తెలుగుదేశం పార్టీ నాయకులు , పార్టీ కార్యకర్తలు పుష్కలంగా ఉన్నప్పటికీ ఓజిలిలో విగ్రహం ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరంగా మారిందని ఎన్టీఆర్ అభిమానులు వాపోతున్నారు. తెలుగుదేశం పార్టీని స్థానిక టిడిపి నాయకుడు దశాబ్దాల నుంచి నడిపించిన వ్యక్తి ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించడం విస్మరించారు. ఇప్పుడున్న టిడిపి నాయకులైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారని ఎన్టీఆర్ అభిమానులు ఆశ ఊహల్లో ఎదురుచూస్తున్నారు.



# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

నిడదవోలు నియోజకవర్గం, సమిశ్రగూడెం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శ్రీవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రందొర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రందొర మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అపారమైన సేవలు అందించిన మహానుభావుడని పేర్కొన్నారు. సుమారు 30 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలందించి దేశ అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. అలాంటి మహానుభావుడిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పెరిగిన ధరలు, గ్యాస్ రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని, రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రిగా వైఎస్ షర్మిల రెడ్డి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలు, రైతులు, యువతకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు గడ్డం రవీంద్రబాబు, ముప్పిడి సువర్ణరాజు, మాజీ ఎంపీటీసీ నరసింహమూర్తి, రాజరత్నం, మెహబూబ్ వలి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు డ్రింక్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు.



# రోటరీ గ్లోబల్ గ్రాంట్స్‌తో ఏజ్ కేర్ ఫౌండేషన్‌కి వైద్య ఉపకరణాలు

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేత

**విశాఖపట్నం (జయ జయహే)**

రోటరీ గ్లోబల్ గ్రాంట్ నుంచి మంజూరైన కోటి 13 లక్ష రూపాయల వ్యయంతో వివిధ వైద్య ఉపకరణాలను గంభీరం లో ఉన్న ఏజ్ కేర్ ఫౌండేషన్ కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఆదివారం గంభీరంలో ఏజ్ కేర్ ఫౌండేషన్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ అంతర్జాతీయంగా రోటరీ సేవలు ఆదర్శనీయం అని అన్నారు. వివిధ అనారోగ్యాల కారణంగా మంచాన పడిన వారికి స్వస్థత చేకూర్చే పాలటివ్ కేర్, జై గోమేట్రిక్ విభాగాలు కలిగిన ఆసుపత్రిగా ఏజ్ కేర్ ఫౌండేషన్ దేశంలోనే ప్రత్యేకత సంతరించుకుందన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవం చేయడానికి ప్రయత్నిస్తానన్నారు. రోటరీ గ్లోబల్ నిధుల తో సమకూర్చిన ఫిజియోథెరపీ, డయాగ్నోస్టిక్, నర్సింగ్ కాల్ విభాగాలకు చెందిన వైద్య పరికరాలతో పాటు కమర్షియల్ వాషింగ్, వంటశాల పరికరాలను ఏజ్ కేర్ ఫౌండేషన్ కు అందజేశారు. పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్. కిషోర్ కుమార్ చొరవతో వివిధ దేశాల రోటరీ క్లబ్లు, రోటరీ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ నిధులను సమకూర్చినట్లు రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ ప్రెసిడెంట్ చింతా నేతాజీ తెలిపారు. డాక్టర్ వి.కె. రాజు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు అజీజ్ మెమోన్, వి.జె. పటేల్, ఈ గ్లోబల్ గ్రాంట్ మంజూరుకు సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జి. సాంబశివరావు, ప్రత్యేక అతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, ఏజ్ కేర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎన్.ఎస్. రాజు, ప్రాజెక్ట్ కాంటాక్ట్ పెర్సన్ జీ.కే. మూర్తి, రోటరీ ప్రతినిధులు జి.ఎస్. రాజు, కంటిపూడి వెంకటేశ్వరరావు, సత్య శ్రీ, వర్మ, గిరి, కాళీప్రసాద్, సెక్రటరీ భాస్కర్ జగన్, డాక్టర్ టీ.వీ.ఎస్. రావు, కె ఎం కె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఐఎస్ ఇంటర్న్‌షిప్‌కి దరఖాస్తు చేసుకోండి

**మాడుగుల, ఏప్రిల్ 5: జయ జయహే**

అనకాపల్లి జిల్లాలోని యువతీ, యువకులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు ఆదివారం తెలిపారు. ఈ పథకం మూడో దశ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన యువత వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా యువతకు ప్రాక్టికల్ అనుభవంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించబడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ లేదా పీజీ అర్హత కలిగిన వారు దీనికి అర్హులని పేర్కొన్నారు. అలాగే కుటుంబ వార్షిక ఆదాయం రూ. 12 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన వారికి నెలకు రూ. 9,000 వరకు స్టైపెండ్ అందించబడుతుందని, అందులో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 6,000 నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని వివరించారు. ఇంటర్న్‌షిప్ కాలం 6 నుంచి 9 నెలల వరకు ఉంటుందని, దీని ద్వారా ప్రాక్టికల్ వర్క్ మరియు స్కిల్ ట్రైనింగ్ పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్: 1800 116 090 లేదా స్థానిక జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.



# జిల్లా అధికారులు మంచినీళ్లు ఇవ్వండి మహాప్రభో

## మహిళల ఆందోళన

**అనకాపల్లి జిల్లా (జయ జయహే)**

రావికమతం మండలం కొత్తకోట మేజర్ పంచాయతీ కేంద్రంలో దేవత అమ్మ వీధి. తో పాటు మరో రెండు కాలనీలో 200 దళిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. పంచాయతీలకు ప్రతి ఇంటికి హౌస్ టాక్స్ చెల్లిస్తున్నారు అయినా మంచినీరు ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు పబ్లిక్ కుళాయిలు వేసి నాలుగు సంవత్సరాలు అవుతుంది. ఇంటింటికి కుళాయిలు వేసి మూడు సంవత్సరాలు అవుతుంది. కుళాయిలు విగ్రహ ఉత్సవాలుగా ఉన్నాయి తప్పా నీళ్లు రావడం లేదు జల్జీవన్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం 6 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఇంటింటకోలాయిలు ఏర్పాటు చేశారు. 15 రోజులు నీళ్ళు ఇచ్చారు. తర్వాత నీరు ఇవ్వలేదు. రెండు రోజులకి ఒకసారి స్నానం చేయవలసిన పరిస్థితి. నీళ్ల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి నీళ్లు ఆడుకునే పరిస్థితి. మా పరిస్థితి ఎప్పుడు బాగుపడతాయి. ప్రతి ఊర్లో బ్రాందీ షాపులు ఉన్నాయి. బ్రాందీకి కరువు లేదు. నీరు కోసం అనేకసార్లు ఇబ్బందులు పడుతున్నాము. గతంలో అనేకసార్లు ఆందోళన చేసిన. రెండు ట్రాక్టర్లు నీరు తీసుకువచ్చి. ఫోటోలు తీసుకొని ప్రచారం చేస్తున్నారు తప్పా . వాస్తవానికి కుళాయిల్లో నీళ్లు రావడం లేదు. కొత్త ట్యాంకు నిర్మాణం పూజ చేశాము. త్వరలోనే నీరు ఇస్తామని చెబుతున్నారు. కానీ నీరు ఇప్పటికీ కూడా ఇవ్వడం లేదు. రావికమతం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో దళిత మహిళలు ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. దళిత మహిళలు ఈశ్వరమ్మ. కె లావతల్లి. కళ్యాణి. పెద్దమ్మలు తదితరులు పాల్గొన్నారు.







# టిడిపి కార్యాలయంలో జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

నిడదవోలు: డా॥ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ గాలింకి జిన్నాబాబు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డా॥ బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, సీనియర్ నాయకులు బైపే రాజేశ్వరరావు, ముప్పిడి విజయసారథి, వరసాల రామకృష్ణ, ఎం.డి. షాజహాన్, బండి వేణుగోపాలకృష్ణ, గంగుమల్ల ప్రభావతి, శిలబోయిన వెంకటరమణ, గారపాటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ పేషెంట్‌కి అండగా వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖపట్నం (జయ జయహే)**

ప్రజా సేవే పరమావధిగా నిరంతరం సేవలందించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన దాతృత్వం చాటుకున్నారు. దక్షిణ నియోజకవర్గం 34వ వార్డు కొబ్బరి తోటకు చెందిన చింతల సత్య కొద్దికాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం వార్డు నాయకుల ద్వారా తెలుసుకొని ఇంటికి వెళ్లి ఓదార్పునిచ్చారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ తో కలిసి క్యాన్సర్ పేషెంట్ ను పరామర్శించి సొంత నిధులతో రూ.5000లు నగదు తో పాటు ఒక బియ్యం బస్తాను అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో పేద ప్రజలను ఆదుకునే ఒకే ఒక్క నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ అని కొనియాడారు. నిస్వార్థ సేవలు అందిస్తూ నిత్యం పేదలకు ఆర్థిక సహాయంతో పాటు విద్యాదానం చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ సేవలు ప్రశంసనీయమని వార్డు నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి నాయకత్వంలో తాము పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.



# 'ప్రేమ బంధు ఫౌండేషన్' ఆధ్వర్యంలో "మజ్జిగ చలివేంద్రం"

**విజయనగరం, ఏప్రిల్ 5: (జయ జయహే)**

ప్రేమ బంధు ఫౌండేషన్, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 42వ డివిజన్, కామాక్షి నగర్ అయ్యన్నపేట మున్సిపల్ వాటర్ ప్లాంట్ వద్ద వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ రమణ నిర్వహించిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఏ తిరుపతిరావు రిబ్బన్ కట్ చేసి మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుపతిరావు, గౌరవ అధ్యక్షుడు, గౌరవ సలహాదారులు పిన్నింటి సూర్యనారాయణ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న ఈ వేసవిలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఈ క్రమంలో ప్రేమ బంధు ఫౌండేషన్, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలను కొనియాడుతూ అభినందించారు. ఎలెక్ట్ గవర్నర్ టీ చిరంజీవి రావు మజ్జిగ చలివేంద్రంనకు మొదటి రోజున స్పాన్సర్ చేయగా.., క్లబ్ గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు పిన్నింటి సూర్యనారాయణ మజ్జిగ చలివేంద్రం నిమిత్తం 5000 రూపాయలు విరాళం అందించారు. క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ రమణ, క్లబ్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ సామాన్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఏడాది మజ్జిగ చలివేంద్రాన్ని వేసవిలో సుమారు మూడు నెలల పాటు క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సంవత్సరం కూడా సుమారు మూడు నెలలు పాటు క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో, ప్రేమ బంధు ఫౌండేషన్ తో సంయుక్తంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సాయి కృష్ణ వాకర్స్ క్లబ్, బాలాజీ వాకర్స్ క్లబ్, తోషిని వాల్ వాకర్స్ క్లబ్, ప్రగతి వాకర్స్ క్లబ్, ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్, ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొనగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

### ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది


### తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం



2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు. భాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !

**రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఏపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు.**




గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ది చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.



# సమాజ చైతన్యానికి దారి చూపిన గురజాడ సాహిత్యం

(సి.హెచ్.ప్రతాప్)

తెలుగు సాహిత్య యవనికపై ఆధునిక యుగకర్తగా, అభ్యుదయ భావాల దిశానిర్దేశకుడిగా గురజాడ అప్పారావు గారు చిరస్మరణీయులు. ఆయన కలం నుండి జాలువారిన అక్షరాలు కేవలం కాగితానికే పరిమితం కాకుండా, సమాజంలోని మూఢాచారాల పునాదులను కదిలించిన విప్లవాత్మక ఆయుధాలుగా నిలిచాయి. సామాజిక సంస్కరణను సాహిత్య లక్ష్యంగా మార్చుకున్న గురజాడ, తన రచనల ద్వారా తెలుగు జాతికి నూతన ఆలోచనా దృక్పథాన్ని ప్రసాదించారు.



గురజాడ సాహిత్యంలో ప్రధానంగా వినిపించే స్వరం సామాజిక బాధ్యత. "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అన్న ఆయన సూక్తి కేవలం ఒక వాక్యం కాదు, అది దేశభక్తికి ఆయన ఇచ్చిన సరికొత్త నిర్వచనం. మనుషుల మధ్య ప్రేమ, సౌభ్రాతృత్వం పెరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన బలంగా విశ్వసించారు. స్వార్థాన్ని వీడి పరోపకార చింతనతో మెలిగేవాడే అసలైన దేశభక్తుడని ప్రభోదించారు.

ఆయన సృష్టించిన అమర కావ్యం 'కన్యాశుల్కం' నాటకం తెలుగు సాహితీ చరిత్రలో ఒక అద్భుతం. అప్పట్లో సమాజాన్ని పీడిస్తున్న బాల్య వివాహాలు, కన్యాశుల్కం వంటి దురాచారాలను ఈ నాటకం ద్వారా ఆయన నిశితంగా విమర్శించారు. గిరీశం వంటి పాత్రల ద్వారా సమాజంలోని కపటత్వాన్ని, ద్వంద్వ ప్రవృత్తిని అత్యంత వ్యంగ్యంగా ప్రదర్శించారు. సంస్కరణ కేవలం ఉపన్యాసాల్లో కాదు, ఆచరణలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నాటకం వ్యవహారిక భాషా ఉద్యమానికి కూడా గట్టి పునాది వేసింది.

'ముత్యాల సరాలు' కవితా సంపుటి ద్వారా గురజాడ ఛందోరీతుల్లో కొత్త ప్రయోగాలు చేశారు. సరళమైన భాషలో లోతైన సామాజిక సత్యాలను పలికించడం ఆయన ప్రత్యేకత. "సొంత లాభం కొంత మానుకు, పొరుగు వాడికి తోడు పడవోయ్" అంటూ ఆయన రాసిన గేయాలు ప్రతి తెలుగువాడి గుండెల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించాయి. భాషలో గ్రాంధిక జటిలత్వాన్ని పక్కన పెట్టి, సామాన్య ప్రజలకు అర్థమయ్యే వాడుక భాషలో సాహిత్యాన్ని సృష్టించి, అక్షరాన్ని ప్రజల ముంగిటకు చేర్చారు.

మహిళా సాధికారత పట్ల గురజాడకు స్పష్టమైన అవగాహన ఉండేది. ఆయన కథలు, వ్యాసాల్లో స్త్రీ విద్య, సమాజంలో మహిళల గౌరవం వంటి అంశాలకు పెద్దపీట వేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, కులమతాల అతీతమైన మానవత్వం కోసం ఆయన పరితపించారు. మతం కంటే మానవత్వం మిన్న అని చాటిచెప్పిన ఆయన భావాలు నేటికీ ఎంతో ప్రాసంగికంగా ఉన్నాయి.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమానికి, తెలుగు భాషా వికాసానికి ఆయన చేసిన కృషి అజరామరం. గ్రాంథిక భాషా పట్టులో చిక్కుకున్న సాహిత్యాన్ని చెరవిడిపించి, ప్రజల భాషకు పట్టాభిషేకం చేసిన ప్రజాకవి ఆయన. గురజాడ రచనలు చదివితే ప్రతి అక్షరం ఒక చైతన్య కిరణంలా కనిపిస్తుంది.

ప్రస్తుత సమాజంలో ఇంకా వేళ్లూనుకుని ఉన్న అసమానతలు, విద్వేషాలను రూపుమాపడానికి గురజాడ సాహిత్యం ఒక గొప్ప దిక్సూచిగా పనిచేస్తుంది. ఆయన చూపించిన మార్గం కేవలం సాహిత్య మార్గం కాదు, అది సమసమాజ నిర్మాణానికి దారితీసే ప్రగతి పథం. తెలుగు జాతి ఉన్నంత వరకు, సామాజిక స్పృహ కలిగిన ప్రతి గుండెలో గురజాడ అప్పారావు గారు నిరంతరం జీవించే ఉంటారు.




## ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

### సంక్షోభంతో హోటళ్ల పరిశ్రమ కుదేలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం





## అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా

## ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనె భవిష్యత్తు: ఎమ్మెల్యే గంటా

**సింహాచలం (జయ జయహే)**

శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ విజయరామ్, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ ల నేతృత్వంలో అయిదవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం శబల భోజనాల నిర్వహణ కోసం విజయరామ్ అడిగిన అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనె భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది అన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించి పండించిన పంటలే తాను ఆహారం గా భుజించడం జరుగుతుంది అన్నారు. తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు ప్లాస్టిక్, ప్లెక్సీలు లేకుండా నిర్వహించిన ఈ శబల భోజనాల పండుగ కన్నుల పండువగా ఉంది అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా జీవించే మనమంతా ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం కృషి అన్నారు. శబల భోజనాలకు జాతీయ స్థాయిలో ప్రచారం, కృషి అవసరం అని, తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు. సిపిఐ జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన తినే ఆహారం ఆరోగ్యకరమైనది కావాలని కోరారు. ఇందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందించారు. విజయరాం మాట్లాడుతూ ప్రతి నెలా 25 మంది గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆ బియ్యం సంకల్ప కళా గ్రామం ద్వారా అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు, విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్ర రావు, జి విఎంసి అడిషనల్ కమిషనర్ నల్లనయ్య, వృక్ష మిత్ర అవార్డు గ్రహీత మందపాటి రామరాజు, దేవస్థానం ఇఓ జె. వెంకటరావు, తిరుపతి నుంచి వచ్చిన వంశీప్రియ, డాక్టర్ సుశీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగోమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు



## బిజేపి వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**గాజువాక (జయ జయహే)**

బూత్ స్థాయి నుండి కార్యకర్తలు పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని బీజేపీ ఎమ్మెల్సీ, రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజుతెలిపారు . ఈ మేరకు పాతకర్నావాని పాలెం శ్రీ కృష్ణ దేవరాయ కల్యాణ మండపం లో పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ 2026 వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు ముఖ్య అధితి గా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో ప్రతి కార్యకర్త నాయకులే అని కుటుంబాలకు అతీతంగా కింద స్థాయి నాయకులునే పార్టీ గుర్తించి వారికీ సముచిత స్థానం కల్పిస్తుంది అన్నారు. దేశంలో అత్యధిక సభ్యత్వం గల పార్టీ బీజేపీ అన్నారు. 800 మండలాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమలు జరుగుతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు అని 11 వ స్థానం లో ఉన్న దేశ ఆర్థిక రంగాన్ని 4 వ స్థానానికి తెచ్చిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రత్యర్థి దేశాలు మనవైపు దాడి చేయడానికి వీలు లేకుండా రక్షణ రంగాన్ని బలోపేతం చేసారన్నారు. ప్రజలకు భరోసా కల్పించడానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, సిరసపల్లి నూకరాజు, పిల్లి, గోలి శంకరరావు, సోమశేఖర్, వర్రి లలిత, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రోహిణి, ఈశ్వరరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ఈస్టర్ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం (జయ జయహే)**

ఈస్టర్ పర్వదినం సందర్భంగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ క్రిస్ట్ ఫస్ట్ చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీస్తు సమాధి నుంచి మృత్యుంజయుడై ,తిరిగి సజీవుడిగా లేచిన రోజు అని, ఈస్టర్ ఎంతో పవిత్రమైనదని అన్నారు. కార్యక్రమంలో హాజరైన క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఈస్టర్ సండే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాస్టర్ దంపతులను సన్మానించారు .కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.





## బాబూజీకి భారతరత్న ప్రకటించాలి

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి**

నిడదవోలు పట్టణంలోని గణపతి సెంటర్ నందు మాదిగ-జేఏసీ కన్వీనర్ చదలవాడ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం చెట్టే రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీతో కలిసి పోరాటం చేసి జైలుకెళ్లిన నాయకుడు బాబూజీ అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగజీవన్ రామ్‌కు అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేత చదలవాడ వెంకటేశ్వరరావు, బి ఎస్ పి నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మారుగుడి సురేష్, డీవీఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కోడి సుజ్ఞాన్ కుమార్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ముసుకూడి రాము, జిల్లా ఇన్‌చార్జ్ మెరిపే రాజేష్, ఉప్పాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగజ్జివన్ రామ్‌కు నివాళులు

**అగనంపూడి( జయ జయహే)**

బాబు జగజ్జివాన్ రామ్ జయంతి సందర్భంగా విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ ఘన నివాళులు అర్పించారు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, అణగారిన వర్గాలకి అభ్యున్నతికి అజన్మాంతం పనిచేసిన దీరుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బలిరెడ్డి సత్యనారాయణ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు విశాఖ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు పెద్దాడ పోలిపిల్లి పాల్గొన్నారు.



## మామిడి సాగుపై వినూత్న ప్రదర్శన

**బుచ్చయ్య పేట జయ జయహే**

బుచ్చయ్యపేట కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల (ఎచ్చెర్ల) మరియు కృషి విజ్ఞాన కేంద్రం (కొండెంపూడి) సంయుక్త ఆధ్వర్యంలో మండలం లో గల భీమవరం గ్రామంలో ఆదివారం మామిడి సాగుపై విద్యార్థులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం 2025-26)లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, కొండెంపూడి వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు లంక జ్ఞానేంద్ర, వి. కిరణ్ నాయక్, ఎస్.కె. రహీమ్, మరియు ఇ. మహేష్ నాయక్ ఈ ప్రదర్శనను నిర్వహించారు. మామిడి సాగులో నాణ్యమైన దిగుబడిని సాధించేందుకు మరియు చీడపీడల నుండి పంటను రక్షించుకునేందుకు "మెథడ్ డెమోన్స్ట్రేషన్ ఆన్ మ్యాంగో బ్యాగింగ్" (మామిడి కాయలకు సంచులు కట్టే విధానం) పై శ్రీ కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమం లో సర్పంచ్ పినపోలు రామునాయుడు రైతులు పాల్గొన్నారు.

# దారి మళ్లించిన నిధులను బోర్డు ఖాతాలో జమ చేయాలి

## ఏఐటీయూసీ నేత కోన లక్ష్మణ

**బుచ్చయ్యపేట జయ జయహే**

దారి మళ్ళించిన సంక్షేమ బోర్డు నిధులను తిరిగి బోర్డు ఖాతా లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మండలంలోని కరక గ్రామంలో ఆదివారం శ్రీ మరిడీ మాంభ ఆలయంలో జరిగిన భవన కార్మికులు సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ పెండింగు లో ఉన్న 46 వేల క్లెయిమ్స్ ను వెంటనే కార్మికులకు చెల్లించాలన్నారు. 10 సం॥లు గడిచినందున బోర్డు ద్వారా ఇస్తున్న అన్ని క్లెయిమ్స్ పెరిగిన ధరల దృష్ట్యా రెట్టింపు చేయాలని 55 సం. లు నిండిన ప్రతి నిర్మాణ కార్మికునికి నెలకు రూ.5 వేలుపెన్షన్ ఇవ్వాలి. ప్రమాదాలకు గురైన వారికి, తీవ్ర వ్యాధులకు గురైన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే బోర్డు ద్వారా వైద్య సహాయం అందించాలి. భుత్వ, ప్రైవేట్ కట్టడాలపై యజమానుల నుండి వసూలు చేస్తున్న సెస్సును చట్టంలో




చట్టంలో నిర్దేశించినట్లు 1.% నుండి 2% కు తిరిగి పెంచాలి. పెరిగిన పనిభారం దృష్ట్యా కార్మికశాఖ కార్యాలయాలలో తగిన సిబ్బందిని నియమించాలి. నిర్మాణ కార్మికులకు. ఈ యస్ ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశం లో అధ్యక్షులు ఆదాడ శ్రీను, కార్యదర్శి పిల్ల చిన్న వెంకటరావు, వై. పరదేశి, శివ,డి.చిన్ని, డి సత్తిబాబు, వై. ఏ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

**రాజమండ్రి జయ జయ ప్రతినిధి:**

భారత దేశ చరిత్రలో సామాజిక న్యాయం, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజమండ్రి నగరంలోని స్థానిక 3వ మండలం, 14వ వార్డులో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తగరం సురేష్ బాబు అధ్యక్షతన, యెందం రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో అత్యంత బలమైన నాయకుల్లో ఒకరని పేర్కొన్నారు. ఆయన ఉప ప్రధానిగా ఎదగడంలో అప్పటి జనసంఘ్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అలాగే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, బాబు జగజ్జీవన్ రామ్ నాయకత్వం మరియు అనుభవానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అడబాల రామకృష్ణ, రాము, భవాని, చింతపల్లి సతీష్, కొల్లాపు శీను తదితరులు పాల్గొన్నారు.

# మహా నగరంలో మహా మాయగాడు...!







**- పట్టించుకోని పోలీస్ బాస్...!**

**- తూతూ మంత్రంగా కేసులు నమోదు**

**- మహిళను లోబర్చుకున్న ఘటనలో బుచ్చిరెడ్డిపై కేసు**

**- సహకరించిన ఆయన భార్య జ్యోతి రెడ్డి పైనా**

**- డ్రింక్స్‌లో మత్తుమందు కలిపి రూ.65లక్షలకు సంతకాలు**

**- బాధితురాలి ఫిర్యాదు మేరకు ఫోర్త్‌టౌన్ పోలీసులు కేసు**

**- బుచ్చిరెడ్డి దారుణాలపై పది కేసులు**

**- వరుస కేసులు నమోదవుతున్నా దర్యాప్తు నిల్**

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, జయ జయహే**

మహా నగరంలో మాయగాడు ప్రముఖ చీటర్ చింతపల్లి బుచ్చిరెడ్డి అండ్ కోపై కేసుల మీద కేసులు నమోదవుతున్నా దర్యాప్తు విషయంలో మాత్రం నగర పోలీసులు అంటీ అంటనట్టు వ్యవహరిస్తున్నారు. భారీగా ఆస్తులు, నగదు, బంగారం, వస్తు సామగ్రి కాజేస్తూ జనాన్ని నిండా ముంచేసిన బుచ్చిరెడ్డి వ్యవహారంలో పోలీసులు అంత వేగంగా దర్యాప్తు చేయడం లేదు. పట్టువీడని విక్రమార్కునిలా వెంటాడుతున్న బాధితుల కంటితుడుపు కోసమే తప్పా తీవ్ర చర్యలు తీసుకునే దిశగా పోలీసుల అడుగులు వేయడం లేదు. తప్పంతా పెట్టుకుని తప్పించుకుందామన్నట్టుగా పోలీసులు ఆ కేసు వ్యవహారంలో అతి జాగ్రత్త పడుతున్నారు. దీని వెనుక భారీ ఎత్తున చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే రెండు రోజుల పాటు బుచ్చిరెడ్డిని ద్వారకా పోలీస్ స్టేషన్‌లో ఉంచుకుని మరీ గుట్టు చప్పుడు కాకుండా వదిలేసి తప్పించుకుపోయాడని బాధితులకు చెప్పడంలో ఆంతర్యం ఏంటో ఆ పోలీసులకే తెలియాలి. నగర వ్యాప్తంగా ఇప్పటికే ఏడు పోలీస్ స్టేషన్లలో బుచ్చిరెడ్డిపై 8వరకు కేసులు పెండింగ్‌లో ఉండగా తాజాగా ద్వారకా పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈనెల 3న ఫోర్త్‌టౌన్ పోలీసులు ..బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న జ్యోతి (ఆయన భార్య) ఫైనాన్స్ అండ్ కీర్తన రెడ్డి గోల్డ్ ఫైనాన్స్ సంస్థపై కేసు నమోదు చేశారు. బంగారం తాకట్టు పెట్టేందుకు వచ్చిన ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడి, కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఇచ్చి బాధితురాల నుంచి దొంగ సంతకాలు తీసుకున్న సంఘటనలో బాధితురాలి ఫిర్యాదు మేరకు ద్వారకా పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. అంతేకాకుండా బాధితురాలు నగ్నంగా ఉన్నట్టు ఫొటోలు, వీడియోలు తీసి, బంగారంపై ప్రశ్నిస్తే ఆ ఆధారాల్ని సోషల్ మీడియాలో పెడతామంటూ బుచ్చిరెడ్డి ఆయన భార్య జ్యోతి రెడ్డి బెదిరించినట్టు వెలుగులోకి వచ్చింది. ఇంత జరుగుతున్నా పోలీస్ కమిషనరేట్ నుంచి ఒక్క ప్రకటన కూడా విడుదల కాలేదు. ఇలాంటి కేసుల్లో పోలీసులు సాధారణంగా ఇంకెవరైనా బాధితులుంటే ముందుకు రావాలంటూ పిలుపునిస్తుంటారు. కానీ ఎవరికి వారే చీటింగ్ కేసులు నమోదు చేసేసి చేతులు దులిపేస్తున్నారు తప్పితే ఒక కార్యాచరణ మాత్రం కనిపించడం లేదు. తమను మోసం చేసిన బుచ్చిరెడ్డిపై చర్యలు చేపట్టాలంటూ బాధితులు ఏకంగా ఆయన ఇంటి ముందు టెంట్ వేసినా పోలీసులు అటు వైపే చూడడం లేదు. బుచ్చిరెడ్డి స్వాధీనంలో బోలెడన్ని కార్లు ఉన్నా వాటి పరిస్థితిని పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యులెవరన్న ప్రశ్నకు పోలీసుల నుంచి సరైన సమాధానం లేదు. చీటికిమాటికీ చిన్న చిన్న సంఘటనలకూ ప్రెస్‌మీట్లు పెట్టేసి హడావుడి చేసేస్తున్న పోలీసులు బుచ్చిరెడ్డి వ్యవహారంలో ఈ నాన్చుడేంటోనని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇదిగో తాజా కేసు**

పీఎంపాలెంనకు చెందిన ఒక మహిళ (36) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 3న 56/2026పేరిట బీఎనఎస్ 318 (4), 351 (2), రెడ్ విత్ 3 (5) సెక్షన్లను నమోదు చేశారు. ఈ కేసులో బుచ్చిరెడ్డితో పాటు ఆయన భార్య జ్యోతి రెడ్డిపైనా ఫిర్యాదులందాయి. పీఎంపాలేనికి చెందిన బాధితురాలు కొత్త ఇల్లు కొనుగోలు చేసేందుకు తన వద్ద ఉన్న 680గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టేందుకు ప్రయత్నించారు. బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న జ్యోతి ఫైనాన్స్ అండ్ కీర్తన రెడ్డి గోల్డ్ ఫైనాన్స్ సంస్థను ఆశ్రయించారు. అన్నీ పరిశీలించాక రూ.65లక్షల్ని ఆమె బ్యాంకు ఖాతాకు జమ చేయిస్తామని బుచ్చిరెడ్డి ఆయన భార్య జ్యోతి నమ్మబలికారు. సొమ్ము ఇవ్వలేదు సరికదా బాధితురాలి నగల్ని జ్యోతి ధరించినట్టు ఆమె గ్రహించారు. దీంతో బతిమలాటకు దిగిన భార్యభర్తలు ఆ తర్వాత రోజు రమ్మని చెప్పి శీతల పానీయంలో మత్తుమందు కలిపి ఇచ్చినట్టు బాధితురాలు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా భార్య జ్యోతి సహాయంతో బుచ్చిరెడ్డి బాధిత మహిళపై అత్యాచారానికి ఒడిగట్టడమే కాకుండా నగ్నంగా ఉన్న బాధితురాలి ఫొటోలు, వీడియోలు కూడా తీసినట్టు ప్రాథమికంగా తేలింది. ప్రశ్నిస్తే ఆ ఆధారాల్ని సోషల్ మీడియాలో పెడతానని బుచ్చిరెడ్డి బెదిరించినట్టు తెలిసింది. బుచ్చిరెడ్డి దారుణాల్ని భరించలేక బాధితురాలు ఒక దశలో ఆత్మహత్యాయత్నానికి కూడా పా?పడ్డారు. ఇదిలా ఉంటే డబ్బులిచ్చేసినట్టు బాధితురాలి నుంచి బుచ్చిరెడ్డి దంపతులు సంతకాలు కూడా తీసుకున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని ఎక్కడైనా చెబితే చంపేస్తామంటూ బుచ్చిరెడ్డి దంపతులు బెదిరించడంతో బాధితురాలు ఫోర్త్‌టౌన్ పోలీసుల్ని ఆశ్రయించారు. ఈ మేరకు సీఐ ఉమాకాంత్ నేతృత్వంలో ఎస్ ఐ బొడ్డేపల్లి బాలకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బాబూ జగజ్జీవన్ రామ్ జీవిత ప్రస్థానం

**దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం**

**కొనియాడిన సీపీ శంఖబ్రత బాగ్చీ**

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, జయ జయహే :**



సామాజిక సమతామూర్తి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నగర పోలీసు కమిషనరేట్‌లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి , ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ కీర్తి కిరీటంలో అలుపెరగని పోరాట యోధుడిగా, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన సామాజిక విప్లవకారుడని కొనియాడారు. బాబూ జగజ్జీవన్ రామ్ జీవిత ప్రస్థానం భారత దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు. కుల వివక్ష, సామాజిక అంటరానితనం వంటి క్లిష్ట పరిస్థితులను ఎదిరించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ఆయన పట్టుదల నేటి తరానికి గొప్ప పాఠమని అభివర్ణించారు. దేశాభివృద్ధిలో బాబూజీ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొంటూ, రక్షణ మంత్రిగా 1971 యుద్ధంలో ఆయన ప్రదర్శించిన ధీరత్వం మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా దేశాన్ని ఆహార సంక్షోభం నుండి గట్టెక్కించిన హరిత విప్లవం ఆయన మేధస్సుకు నిదర్శనాలని సీపీ గుర్తు చేశారు. అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన చట్టాలు, తీసుకొచ్చిన సంస్కరణలు నేటికీ సామాజిక న్యాయానికి పునాదులుగా నిలిచాయని వివరించారు. కేవలం ఒక వర్గానికి మాత్రమే కాకుండా, దేశంలోని కార్మిక, కర్షక, మరియు అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన సమతా మూర్తి జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు.



## ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బుచ్చయ్య పేట జయ జయహే**


మండలంలోని సీతియ్యపేట యస్ సి కొలనీ లో ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వజ్రపు ఇంద్రరా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కరణం నాగేశ్వరరావు జనసేన ఇంచార్జ్ తాలపురెడ్డి రాజు ముఖ్యాతిదులుగా విచ్చేశారు .ఈ సందర్భంగా సర్పచ్ ఇందిరా శ్రీనివాస్ మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ దళితుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన ఇంచార్జ్ తల్లపురెడ్డి రాజు, గ్రామం మాదిగ దండోరా సేవా సంఘం సభ్యులు అధ్యక్షుడు గంపల రమణ, సెక్రటరీ గంపల రాజు (యేసు), ఉపాధ్యక్షులు గంపల శివ, కోశాధికారి కోరిబిల్లి ఆనంద్, జాయింట్ సెక్రటరీ కాంద్రకోట శ్రీను పలువురు సభ్యులు పాల్గొన్నారు

# మస్కట్‌లో చిక్కుకున్న గిరిజన మహిళ


## రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని మహిళ వినతి

**అనంతగిరి: జయ జయహే.**

అరకు నియోజకవర్గానికి చెందిన అనంతగిరి మండలం పిన్నకోట పంచాయతీ మల్లంపేట గ్రామానికి చెందిన ఎనికెల శాంతి గిరిజన మహిళ ఉపాధి కోసం ఐదు నెలల క్రితం ఒమన్ దేశంలోని మస్కట్ వెళ్లడం జరిగింది. అక్కడ యుద్ధ పరిస్థితులు ఆందోళన కారణంగా ఉన్నాయని. మా ఊరికి వెళ్ళిపోతానంటే రూ.1.50. లక్షలు కట్టామంటున్నారని ఆమె తెలిపారు. నా దగ్గర డబ్బులు లేవు నేను మస్కట్ లో చిక్కుకున్నానని నేను తీవ్ర ఇబ్బంది పడుతున్నానని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆమెను మన దేశానికి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.ఆమె ఒక వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇప్పటికే వైరల్ గా మారింది.









## ఈపీడీసీఎల్‌లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, జయజయహే**

అణగారిన వర్గాల అభ్యున్నతికి అవిరళ కృషి చేసిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ ప్రాజెక్ట్స్ చీఫ్ జనరల్ మేనేజర్ బి. అశోక్ కుమార్ మరియు కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## నేడు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, జయ జయహే**




ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ కార్యక్రమం విశాఖ పట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించబ డుతుంది. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతా రామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు 8688400499 ఫోన్ నంబర్ ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కొత్త కనెక్షన్ల జారీలో జాప్యం, సరఫరా పునరుద్ధరణలో ఆలస్యం, ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, రూఫ్‌టాప్ సోలార్ వంటి వివిధ సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకురావచ్చు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.




## ఏసుక్రీస్తు మరణించి మూడవ రోజు తిరిగి లేసారని ఘనంగా ఇంటింటా సువార్త కార్యక్రమం

**అరకులోయ: జయ జయహే.**

అరకువేలి మండలం, కొత్తభల్లుగుడ గ్రామ నందు. హార్ట్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ మినిస్ట్రీస్ అండ్ వెల్ఫేయిర్ సొసైట్టి ఫౌండర్ అడ్ డైరెక్టర్, బిషఫ్. బారికి మాణిక్యం ఆధ్వర్యంలో ఈస్టర్ (పునరు: ధన) పండకగను పురషాకించుకొని, గ్రామ ప్రజలకు పిల్లలు, పెద్దలకు ఇంటింట సువార్త కార్యక్రమం నిర్వహించి అందరికి, మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. అనంతరం చర్చినందు దైవ ఆరాధన నిర్వహించి ఈ ఆరాధనలో సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ. యేసు క్రీస్తు ప్రభువు మానవాళి నిమిత్తం మరణించి మూడవ దినమున ఆదివారం తిరిగి లెస్తాను అని చెప్పిన మాట యిచిన ప్రకారం గాన్నే తిరిగి లేచెను యేసు క్రీస్తు ప్రభువా మార్గం ఎంతో గొప్పది. యేసు క్రీస్తు యొక్క మార్గం నడిచిన వారికి పరలో దక్కుతుందని బైబిల్ బైబిల్ వాక్యాలు తెలియపరుస్తుంది. గనుక ఆ యేసుని నమ్మితే బాగుంటుందని వాక్య పదేశం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద బారికి సంజీవ్ కుమార్. సత్యవతి, జ్ఞానమ్మ, అవినాష్, జోషువ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి యువకుడు మృతి

**జయ జయహే , ఓజిలి - ప్రత్యేక ప్రతినిధి :**



ఈతకు కెళ్ళి ప్రమాదవశాత్తు మట్టి బావిలో మునిగి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన స్థానికులను కలచివేసింది. సంఘటనపై ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు శ్రీకాళహస్తి పట్నంలోని ఎం.ఎం. పేటకు చెందిన ముద్దు. సాయి ( సం' 24) ఓజిలి మండలంలోని కారూరు గ్రామంలో ఉంటున్న తన అమ్మమ్మకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో చూసి వెళ్దామని కారూరు గ్రామానికి వచ్చాడు. శనివారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి కారూరులోని ఒక పొలంలో ఉన్న బావిలో ఈతకు వెళ్లిన ముద్దు సాయి ప్రమాదవశాత్తు బావిలోని బురదలో చిక్కుకుపోవడంతో శనివారం అగ్నిమాపక సిబ్బందితో గాలింపు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో, ఆదివారం ఉదయం నీటి మోటార్ల ద్వారా నీటిని తోడి మృతదేహాన్ని వెలికితీశామన్నారు. మృతుడికి వివాహం అయ్యి భార్య కూడా ఉందన్నారు . మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు.

# ఇది జగన్ కొత్త ఆలోచన కాదు..

# 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి

**విజయవాడ-గుంటూరు-మచిలీపట్నం గ్రోత్ కారిడార్ జగన్ కొత్త ఆలోచన కాదన్న పట్టాభి**

**చంద్రబాబు 2015లోనే 8,350 చ.కి.మీ.లతో సీఆర్డీఏను ఏర్పాటు చేశారని వెల్లడి**

**సీఆర్డీఏను రద్దు చేయాలని చూసిన జగన్ ఇప్పుడు ప్రేమ చూపడం విడ్డూరమన్న టీడీపీ**

**బిల్లుకు, తీర్మానానికి తేడా తెలియకుండా వైసీపీ గందరగోళం సృష్టిస్తోందని ఆరోపణ**

**పార్లమెంటు చేసిన చట్టాన్ని రాష్ట్రం మార్చలేదని, అమరావతి ఆగదని స్పష్టీకరణ**

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ప్రాంతాలను కలుపుతూ 'మావిగన్' పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు. జగన్ ఇప్పుడు చెబుతున్నది కొత్త ఆలోచన కాదని, 11 సంవత్సరాల క్రితమే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఈ ప్రణాళికకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమకు ఎవరూ అభివృద్ధి పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ఏ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలో చంద్రబాబుకు బాగా తెలుసని పట్టాభి వ్యాఖ్యానించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.



**11 ఏళ్ల క్రితమే చంద్రబాబు విజన్**

2014లో రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రచించారని పట్టాభి గుర్తుచేశారు. ఇందులో భాగంగానే 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించి, క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్డీఏ)ను ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు 8,350 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో సీఆర్డీఏను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మచిలీపట్నం సమీపంలోని మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల నుంచి గుంటూరు దాటి ఎడ్లపాడు వరకు సీఆర్డీఏ పరిధి విస్తరించి ఉందని, ఈ మ్యాప్ చూస్తే చంద్రబాబు దార్శనికత ఏమిటో అర్థమవుతుందని అన్నారు. "ఇప్పుడు జగన్ గారు చెబుతున్న గ్రోత్ కారిడార్ ఆలోచన 2015 సెప్టెంబర్ 22న జారీ చేసిన జీవో నంబర్ 207లోనే ఉంది. మచిలీపట్నం నుంచి ఎడ్లపాడు వరకు ఉన్న ప్రాంతమంతా అభివృద్ధి చేయాలనేది చంద్రబాబు నాటి ప్రణాళిక" అని పట్టాభి పేర్కొన్నారు.

**సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?**

ఈ ప్రాంతంపై ఇప్పుడు కొత్తగా ప్రేమ చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డి, 2020లో ఇదే సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసేందుకు ఎందుకు ప్రయత్నించారని పట్టాభి ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరుతో ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని చూసింది నిజం కాదా అని నిలదీశారు. "ఒకవైపు హైదరాబాద్‌లో హెచ్‌ఎండీఏ, ఔటర్ రింగ్ రోడ్డుతో చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అందరికీ తెలుసు. అదే తరహా విజన్‌తో ఏపీలో సీఆర్డీఏను ఏర్పాటు చేస్తే, దాన్ని నాశనం చేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పుడు ఓటమి తర్వాత మళ్లీ ఈ ప్రాంతంపై ప్రేమ నటిస్తున్నారు" అని ఆయన విమర్శించారు.

**బిల్లు వేరు.. తీర్మానం వేరు**

అమరావతి రాజధానిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కౌన్సిల్‌కు ఎందుకు పంపలేదని వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పట్టాభి ఆరోపించారు. బిల్లుకు, తీర్మానానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

"బిల్లు అనేది చట్టరూపం దాల్చాలంటే ఉభయ సభల ఆమోదం తప్పనిసరి. కానీ, తీర్మానం (రెజల్యూషన్) అనేది కేవలం ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరచడం కోసం చేసేది. కేంద్ర ప్రభుత్వం ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పంపమని కోరింది. అందుకే అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆ తర్వాత కేంద్రం పార్లమెంటులో బిల్లు పెట్టి ఉభయ సభల్లో ఆమోదింపజేసింది. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల అంశం 'బిల్లు' కాబట్టే కౌన్సిల్‌కు వెళ్లింది. కానీ ఇది కేవలం 'తీర్మానం' మాత్రమే," అని ఆయన స్పష్టం చేశారు.

**పార్లమెంటు చట్టాన్ని రాష్ట్రం మార్చలేదు**

జగన్మోహన్ రెడ్డి ఎన్ని మాట్లాడినా అమరావతి అభివృద్ధిని ఆపడం ఎవరివల్లా కాదని పట్టాభి అన్నారు. పార్లమెంటులో ఆమోదం పొందిన చట్టాన్ని ఒక రాష్ట్ర అసెంబ్లీ మార్చలేదన్న కనీస అవగాహన లేకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అమరావతి పనులు వేగంగా ముందుకు సాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే సీఎం సమీక్షలు నిర్వహించి పనులకు టార్గెట్లు నిర్దేశించారని, త్వరలోనే రాజధానిలో భవనాలు వేగంగా పైకి లేస్తాయని అన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

కూటమి ప్రభుత్వం కేవలం అమరావతికే పరిమితం కాదని, ఉత్తరాంధ్ర, రాయలసీమతో సహా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని పట్టాభి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఆర్సెలార్ మిట్టల్, అదానీ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, రాయలసీమకు పరిశ్రమలు తీసుకురావడంతో పాటు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కూడా చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. నారా లోకేష్ లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.



## జగన్‌పై మంత్రుల ఫైర్..

# తుగ్లక్‌తో పోలుస్తూ తీవ్ర విమర్శలు

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తొస్తోందని పార్థసారథి వ్యంగ్యాస్త్రాలు సంధించగా, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదని అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. "తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదు. కానీ, జగన్‌ను చూస్తే ఆయనే గుర్తొస్తున్నారు. మూడు రాజధానుల పేరుతో ఆయన మూడు ముక్కలాట ఆడారు. తాను చెప్పిందే అందరూ వినాలనే ధోరణి వల్లే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారు" అని మండిపడ్డారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులుండవని హెచ్చరించారు.

**అమరావతిపై జగన్‌కు ఎందుకంత కక్ష?: మంత్రి అచ్చెన్నాయుడు**

మరోవైపు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. "తెలుగు జాతిపైనా, అమరావతిపైనా జగన్‌కు జగన్‌పై మంత్రుల ఫైర్.. తుగ్లక్‌తో పోలుస్తూ తీవ్ర విమర్శలు

**జగన్‌ను చూస్తే తుగ్లక్ గుర్తొస్తున్నారన్న మంత్రి పార్థసారథి**

మూడు రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాట ఆడారని విమర్శ

విశ్వసనీయత గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదన్న మంత్రి అచ్చెన్నాయుడు రాజధాని రైతులను అవమానించినందుకే ప్రజలు తీర్పు ఇచ్చారన్న మంత్రులు ఎందుకంత కక్ష? మొదట అమరావతిని రాజధానిగా అంగీకరించి, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారు" అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని ఆయన అన్నారు. జగన్‌కు విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు .




# అమెరికా విమానాన్ని కూల్చేశాం

**త్వరలో ఒక 'బిగ్ సర్‌ప్రైజ్' ఇస్తాం: ఇరాన్**

**అమెరికాకు చెందిన సీ-130 విమానాన్ని కూల్చివేసినట్లు ప్రకటించిన ఇరాన్**

**అమెరికాకు త్వరలో పెద్ద సర్‌ప్రైజ్ ఇస్తామని తీవ్ర హెచ్చరికలు**

**తమ అసమాన యుద్ధ తంత్రంతో శత్రువును దెబ్బతీస్తామని వ్యాఖ్య**

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

అమెరికాతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికాకు చెందిన సీ-130 రవాణా విమానాన్ని తాము కూల్చివేసినట్లు ఆదివారం వెల్లడించింది. చిక్కుకుపోయిన ఒక అమెరికన్ సైనికుడిని గుర్తించేందుకు యూఎస్ చేపట్టిన ఆపరేషన్ సందర్భంగా ఈ ఘటన జరిగిందని పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా గగనతలంలోకి వచ్చిన పలు "ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్"ను కూడా ధ్వంసం చేసినట్లు తెలిపింది.



ఫార్స్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం ఒక ఇరాన్ అధికారి మాట్లాడుతూ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "అమెరికాకు, దాని మిత్రపక్షాలకు మా వద్ద ఒక పెద్ద సర్‌ప్రైజ్ ఉంది. దానికి ఎంతో సమయం పట్టదు. దక్షిణ ఇరాన్‌లో వారి ప్రవర్తనను బట్టి మా ప్రణాళికల సమయాన్ని మరింత ముందుకు జరిపే అవకాశం ఉంది" అని ఆయన హెచ్చరించారు. అమెరికా సైనిక ఆపరేషన్లు విఫలమయ్యాయని, వారి టార్గెట్ కచ్చితమైంది కాదని ఎద్దేవా చేశారు. "అసమాన యుద్ధ తంత్రంలో శత్రువును ఎలా బలహీనపరచాలో మాకు బాగా తెలుసు. సులభంగా, వేగంగా దాడి చేయాలనే అమెరికా వ్యూహం విఫలమైంది" అని ఆ అధికారి వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో అబుదాబిలోని బోరూజ్ పెట్రోకెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గగనతలంలో దాడులను విజయవంతంగా అడ్డుకున్న తర్వాత, వాటి శకలాలు ఫ్యాక్టరీపై పడటంతో మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఘటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం మరింత తీవ్రమైంది.

# ఎంజీబీఎస్ తరహాలో మరో భారీ ఆర్టీసీ బస్ టెర్మినల్..

## హైదరాబాద్‌లో 100 ఎకరాల్లో నిర్మాణం

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

హైదరాబాద్ నగరంలో మరో భారీ ఆర్టీసీ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. గాజుల రామారంలో ఏకంగా 100 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలు, హంగులతో ఈ ఆర్టీసీ బస్ టెర్మినల్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఎలక్ట్రిక్ బస్సుల కోసం స్పెషల్ ఛార్జింగ్ స్టేషన్‌లతోపాటు సిటీ బస్‌లకు ప్రత్యేక టెర్మినల్ నిర్మించనున్నారు. జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులతో హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ నెలకొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

రోజురోజుకూ హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతోంది. ఎన్ని ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు అందుబాటులోకి వచ్చినా.. ట్రాఫిక్ పెరుగుతూనే ఉంది. మెట్రో, ఆర్టీసీ వంటి ప్రజా రవాణా కూడా ఎప్పటికప్పుడు పెంచుతున్నా.. ట్రాఫిక్ ఇబ్బందులు మాత్రం తగ్గడం లేదు. ఈ నేపథ్యంలోనే దేశంలోని ఇతర రాష్ట్రాలు, తెలంగాణలోని ఇతర జిల్లాల నుంచి నిత్యం హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వారు చాలా మంది ఉంటారు. ఈ క్రమంలోనే ఎంజీబీఎస్, జేబీఎస్ బస్ స్టేషన్లపై బస్సుల రాకపోకల ఒత్తిడి తీవ్ర నెలకొంది. ఈ పరిస్థితిని తప్పించేందుకు టీజీఎస్ఆర్టీసీ 100 ఎకరాల్లో అత్యాధునిక బస్ టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. జీడిమెట్ల గాజుల రామారంలో అంతరాష్ట్ర బస్సు సర్వీసులకు ప్రత్యేక బస్ టెర్మినల్‌తోపాటు సిటీ బస్సులకు మరో టెర్మినల్.. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి నిత్యం హైదరాబాద్‌కు వచ్చే బస్సులతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈ సరికొత్త బస్ టెర్మినల్ నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గాజులరామారంలో 100 ఎకరాల భూమిని టీజీఎస్ఆర్టీసీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఇటీవలె కేటాయించారు. ఈ వంద ఎకరాల్లో సుమారు 30 ఎకరాలను అంతరాష్ట్ర బస్సుల కోసం ఒక ప్రత్యేక టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆర్టీసీ భావిస్తోంది. సిటీ బస్సులను కూడా ఈ బస్ టెర్మినల్ నుంచే అన్ని ప్రాంతాలకు నడిపించేందుకు సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో సిటీ బస్ టెర్మినల్‌ను నిర్మించనున్నారు. ఈ బస్ టెర్మినల్‌లో అత్యాధునిక సౌకర్యాలు, దుకాణాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల కోసం 10 ఎకరాల విస్తీర్ణంలో డిపో.. ఈవీ బస్సుల కోసం 15 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా ఛార్జింగ్ స్టేషన్ అందుబాటులోకి తీసుకురానున్నారు.




రానున్న రోజుల్లో వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే బస్సులను నగరంలోకి రాకుండా ఈ బస్ టెర్మినల్‌లోనే ఆపేయనున్నారు. ఇప్పటికీ చాలా బస్సులు కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, గండిమైసమ్మ, గాజులరామారం, పటాన్‌చెరు, బీహెచ్‌ఈఎల్, లింగంపల్లి ప్రాంతాల్లో నిలిపేస్తున్నారు. కర్ణాటక, మహారాష్ట్రలతోపాటు.. మెదక్ నుంచి వచ్చే బస్సులు రోడ్లపైనే ఆగుతుండటంతో.. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక జగద్గిరిగుట్టలో నిత్యం దాదాపు 60 బస్సులు నైట్‌హాల్ట్‌లో ఉంటున్నాయి. వాటిని ఉంచడానికి చోటు లేకపోవడం, ఆర్టీసీ సిబ్బంది పడుకునేందుకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి.

మరోవైపు.. ప్రధానమంత్రి ఈ-డ్రైవ్ పథకం కింద టీజీఎస్ఆర్టీసీకి కేంద్ర ప్రభుత్వం 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. దీంతో భవిష్యత్‌లో హైదరాబాద్‌లో ఆర్టీసీ సర్వీసులన్నీ ఎలక్ట్రిక్ బస్సులుగా మారనున్నాయి. 6 నెలల నుంచి ఏడాదిన్నర కాలంలో ఈ ఎలక్ట్రిక్ బస్సులు రానుండటంతో.. ప్రస్తుతం ఉన్న డిపోలు కాకుండా కొత్తగా మరో 10 బస్ డిపోలను నిర్మించాలని ఆర్టీసీ భావిస్తోంది. దీంతో 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్ డిపోను ఏర్పాటు చేయనున్నారు. ఇక ఈ బస్ టెర్మినల్‌కు నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించనున్నందున ఒక మల్టీలెవల్ పార్కింగ్ యార్డును కూడా అండర్ గ్రౌండ్‌లో నిర్మించే యోచన చేస్తున్నారు.

For a pure tomorrow.. జయహే

# నూకాంబికా సన్నిధిలో కూచిపూడి వైభవం





**అనకాపల్లి:(జయ జయహే)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అనకాపల్లి నూకాంబికా అమ్మవారి జాతర మహోత్సవాలు అంబరాన్ని. తాకుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాఖపట్నంకు చెందిన 'సిరి డ్యాన్స్ అకాడమీ' వ్యవస్థాపకురాలు, ప్రముఖ నృత్య గురువు స్వర్ణ టీచర్ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన నాట్య విన్యాసాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.

**శాస్త్రీయ నృత్య రీతులతో అలరించిన చిన్నారులు**

కూచిపూడి నృత్యంలోని ప్రాశస్త్యాన్ని చాటిచెబుతూ చిన్నారులు చేసిన ప్రదర్శనలు అత్యంత నిష్ణాతులైన



కళాకారులను తలపించాయి. సాంప్రదాయబద్ధమైన వేషధారణతో, ముఖంలో నవరసాలను పలికిస్తూ వారు చేసిన అభినయం చూపరులను కట్టిపడేసింది. గణపతి ప్రార్ధనతో మొదలైన ఈ నృత్యోత్సవం, అమ్మవారి స్తోత్రాలు, తరంగం వంటి క్లిష్టమైన నృత్య రీతులతో కొనసాగింది. ముఖ్యంగా, చిన్నారులు లయబద్ధమైన పాదముద్రలతో, చేతి ముద్రలతో కూచిపూడి సొగసును వేదికపై ఆవిష్కరించారు.

**అభినందనల జల్లు**

ఆ బాల కళాకారుల కళ్ళలోని మెరుపు, దేహ కదలికల్లోని నృత్య సౌరభం.. అమ్మవారి సన్నిధిలో ఒక అద్భుత దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించాయని అతిథులు అభినందించారు. అకాడమీ వ్యవస్థాపకురాలు స్వర్ణ టీచర్‌ను, ఆమె శిష్యబృందాన్ని ఆలయ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అలాగే ప్రముఖ గాయకులు మల్లికార్జున, గోపిక పూర్ణిమకూడా వీరిని అభినందించారు.



## హరిజన వీధిలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా డాక్టర్ జాన్ వెస్లీ

**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖ దొండపర్తి 27వ వార్డ్ హరిజన వీధి శ్రీ విగ్నేశ్వర సేవా సంఘశీ అధ్యక్షులు గంట్యాడ వెంకటరమణ మరియు గంట్యాడ అప్పారావు ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధుగా వై ఎస్ ఆర్ సి పి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ 27వ వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు నీలాపు సర్వేశ్వర రెడ్డి పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ బాబు జగజ్జివన్ రామ్ భారత దేశంలో అత్యంత ఉన్నత స్థాయి పదవులను నిర్వహించారని, బడుగు వర్గాల వారికి అండగా నిలబడి సమాజంలో అరమరికలు లేనివిధంగా చేశారని తెలియ చేశారు.ఈ కార్యక్రమంకు శ్రీ విగ్నేశ్వర సేవా సంఘం సభ్యులు టేకెటి లలిత్ కుమార్, టేకేటి గోవింద్,పంచిరెడ్డి కనకరాజు మన్మధ రావు, గంట్యాడ రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1,278 కోట్లతో మధురవాడకు తాగు నీరు

### టీడీపీ యువనేత గంటా రవితేజ

**మధురవాడ, ఏప్రిల్ 5, జయ జయహే**



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతానికి రూ. 1,278 కోట్లతో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్టులు ఖరారయ్యాయి. తాగునీరు ప్రాజెక్టు డీపీఆర్ పూర్తి కాగా.. యూజీడీ ప్రాజెక్టు టెండర్ స్టేజ్ లో ఉంది. రూ. 553 కోట్లతో ప్రతిపాదించిన సమీకృత యు.జి.డి. ప్రాజెక్టుకు పరిపాలన ఆమోదం లభించింది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ఐ.ఎఫ్.సి. రూ. 498 కోట్లు అందిస్తుండగా.. అమృత్ 2 కింద రూ.45.74 కోట్లు, జీవీఎంసీ రూ.9.36 కోట్లు సమకూరుస్తాయి. డ్రైనేజీల అనుసంధానం, పంపింగ్ స్టేషన్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఈ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేస్తారు. దీని వల్ల కాలుష్యం తగ్గి, రెండున్నర లక్షల మంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. మధురవాడ జోన్ లో 24 / 7 మంచినీటి సరఫరా కోసం రూ.725 కోట్లు మంజూరైంది. ఇందులో అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్ (యు.సి.ఎఫ్.) వాటా రూ. 181 కోట్లు. ఈ రెండు భారీ ప్రాజెక్టులు మధురవాడకు రావడానికి కారకులైన సీఎం చంద్రబాబు నాయుడికి, మున్సిపల్ మంత్రి పి. నారాయణకి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి టీడీపీ యువనేత గంటా రవి తేజ కృతజ్ఞతలు తెలిపారు. బాలికలు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా ప్రభుత్వం ప్రారంభించిన హెచ్.పి.వి. వాక్సినేషన్ లో భీమిలి నియోజకవర్గం ముందుంది. 4,208 మంది 14-15 ఏళ్ల బాలికలను గుర్తించగా.. నాలుగో వంతు మందికి అంటే 1,061 మందికి వ్యాక్సినేషన్ పూర్తయ్యింది. నూరు శాతం లక్ష్యాన్ని నెరవేరేలా బాలికలు, టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులను కార్యోన్ముఖుల్ని చేయాల్సి ఉంది. వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నారు.



## భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించండి

**అనకాపల్లి ఏప్రిల్ 5 జయ జయహే**

బాబు జగ్జీవన్ రావ్ సుజల స్రవంతి ప్రాజెక్ట్ భూ సేకరణ లో భాగంగా భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులు కు 2013 చట్ట ప్రకారం ఒకటికి నాలుగు రెట్లు నష్టపరిహారం రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి బాధితుల తరఫున వినతిపత్రం అంద చేశారు. అనకాపల్లి ఆర్డీవో ఆఫీస్ లో జరిగిన అనకాపల్లి అసెంబ్లీ బడ్జెట్ రీచ్ అవుట్ సమావేశం సందర్భంగా రైతులు వినతిపత్రం రైతు సంఘం నాయకులు పిఎం కిసాన్ జిల్లా కన్వీనర్ పీలా మురళి పీలా కాశీ విశ్వేశ్వరరావు ఆదివారం తెలిపారు ఈ కార్యక్రమంలో శిరస్సుపల్లి రామకృష్ణ ఓట శ్రీనివాసరావు చిన్ని శ్రీనివాస్..ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏలూరు ఛానల్ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరి పీలా గంగ నాగేశ్వరరావు రైతు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ భూ సేకరణ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరిచి ఉన్నామని త్వరలోనే నిధులు వస్తాయని నిర్వాసిత రైతులుసమస్య పరిష్కరించేందుకు ఈ నెలలో కలెక్టర్ తో మాట్లాడి రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తానని సందర్భంగా సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



## అమరావతి బిల్లు ఆమోదంపై సంబరాలు

**అనకాపల్లి (జయ జయహే)**

అమరావతి రాజధాని బిల్లుకు లోక్ సభ సహా రాజ్యసభ ఆమోదం తెలియజేయడం పట్లరాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి హర్షం ప్రకటించారు పార్లమెంట్ లో చట్ట భద్రత కల్పించేలా కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ మరియు కూటమి నాయకులకు ధన్యవాదములు తెలుపుతూ అమరావతి రైతులకు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ అనకాపల్లి ఇంచార్జి పీలా గోవింద సత్యన్నారాయణ ఆదేశాలతో కొణతాల రత్న కుమారి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు



## ప్రభుత్వం ప్రజా అవసరాలను తీర్చడమే ధ్యేయం

### రెవెన్యూ పెట్రోల్ బంకును ప్రారంభించిన అచ్చన్న

**టెక్కలి ఏప్రిల్ 5 జయ జయహే**

రాష్ట్రంలో ప్రజా అవసరాలను సంక్షేమాలు ముఖ్య అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు స్పష్టం చేశారు. టెక్కలి సమీపంలోని జగతిమెట్ట వద్ద నిర్మించిన రెవెన్యూ శాఖ పెట్రోల్ బంకును ఆయన ప్రారంభించారు, వాహనదారుల కు మంచి నాణ్యమైన ఇంధన సేవలను అందించడం మన బాధ్యతని, ప్రజల మన్ననలను పొంది ఈ బంకు ద్వారా సరియైన సేవలు అందించాలని మంత్రి సూచించారు. టెక్కలి రెవెన్యూ శాఖ బంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ , టెక్కలి ఆర్ డి ఓ ఎం కృష్ణమూర్తి కోటబొమ్మాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బ గాది శేషగిరిరావు, మాజీ పిఏసిఎస్ కమిటీ చైర్మన్ కింజరాపు హరిప్రసాద్, ఐ ఓ సి ఎల్ విశాఖ విశాఖ డివిజన్ సీనియర్ మేనేజర్ ఎన్ రాజీవ్ కుమార్, ఇంజనీర్ ప్రశాంత్ అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**కర్నూలు, ఏప్రిల్ 5, జయ జయహే**

గుడికట్ల పూజారులకు గౌరవ వేతనంతో పాటు ఆలయ నిర్వహణకు నిధులు కూడా త్వరలో ఇవ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కర్నూలులో ఆదివారం జరిగిన కురబల ఆత్మీయ సమావేశంలో ఎంపీ బత్తిపాటి నాగరాజుతో కలిసి ఆమె పాల్గొని ప్రసంగించారు. ఐక్యతతోనే కురబల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యతోనే పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని, కురబలు తమ బిడ్డలకు ఉన్నత విద్యలు అభ్యసించేలా ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తూ, అధికార పార్టీగా కురబల అభ్యున్నతికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడమే కాకుండా, శాశ్వత జీవో కూడా ఇచ్చామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కురబలకు ప్రాధాన్యమిచ్చేలా చర్య లు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కురబలు జిల్లాలు, మండలాల వారీగా తక్షణమే కుల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి కమిటీ నియామకానికి ఆసక్తి కలిగిన వారు తమ పేర్లు



అందజేయాలన్నారు. ఈ సందర్భంగా కురబ రాష్ట్ర సంక్షేమ సంఘ అధ్యక్షునిగా ఎస్.కే. మల్లికార్జున, గౌరవ అధ్యక్షుడిగా తట్టే అర్జునరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రెడ్డి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కర్నూలు శ్రీనివాసరావు, మదనపల్లి లక్ష్మన్న, గుంటూరు సత్యనారాయణ రాజు, నంద్యాల శ్రీరాములు, జనరల్ సెక్రటరీగా ఏలూరి సూర్యనారాయణ, కోశాధికారిగా సంతల శ్రీరాములును అందరి సూచన మేరకు ఎంపిక చేశారు. కార్యదర్శులుగా మహేంద్ర (కర్నూలు), చెన్నప్ప (కొత్తచెరువు), దోనస్వామి (అనంతపురం), వెంకటేశ్వరరావు (మచిలీపట్నం), రఘు (రాయచోటి), కాంతారావు (పీలేరు), ప్రచార కార్యదర్శులుగా ఆదోని సంతోష్, పెనుకొండ రామాంజినేయులు, తిరుపతి శ్రీనివాసులు, బాపట్ల పరమేశ్వరరావు, బక్క రామకృష్ణను ఎంపిక చేశారు

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com